మహబూబ్‌నగర్ | శుక్రవారం |
ఫిబ్రవరి | 22 | 2013
సాక్షి

SAKSHI - FEBRUARY 22, 2013, FRIDAY MAHABOOBNAGAR DISTRICTED

# యువతకు స్ఫూర్తిగా బొమ్మల ప్రదర్శన


స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ద్రౌపదీ వస్త్రాపహరణం బొమ్మలాట దృశ్యం


మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నేపథ్యంలో


ప్రదర్శనను తిలకిస్తున్న పీయూ వీసీ భాగ్యనారాయణ, రిజిస్ట్రార్ వెంకటాచలం

పాలమూరు, న్యూస్‌లైన్: ప్రస్తుత సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులు...మహిళల పట్ల అనుసరిస్తున్న వైఖరి... వారిపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ సందేశాత్మక సాగిన బొమ్మల ప్రదర్శన (పప్పెట్‌షో) అందరినీ ఆకట్టుకుంది. ... అత్యాచారాలకు అడుకట వేసేదిశగా స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషన్, పప్పెట్రీ, ఆర్ట్, క్రాఫ్ట్స్ సంస్థ, క్రియేట్ ఇన్‌స్పైర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం పాలమూరు యూనివర్సిటీ సమావేశ మందిరంలో ఈ ప్రదర్శన నిర్వహించారు. మన ప్రాచీన కళ తోలు బొమ్మలాటకు కొత్త విధానాన్ని ఆపాదించి... మహిళల చట్టాలు, సమాజంలో వారికి ప్రత్యేక స్థానం కల్పించడం, మహిళా సాధికారత అంశాలను చర్చిస్తూ ఈ ప్రదర్శన కొనసాగింది. అంతకుముందు ద్రౌపది వస్త్రాపహరణం నాటకాన్ని బొమ్మల ద్వారా ప్రదర్శించారు. నాటి నుంచి నేటి వరకు మహిళలపై జరుగుతున్న అరాచకాలు తెలియజేసేందుకు కళాశాలలు వివిధ అంశాలను ప్రదర్శింపజేస్తారు. తమపై జరుగుతున్న అరాచకాలను అడ్డుకునేందుకు మహిళలు ఎలా అప్రమత్తంగా ఉండాలి... పురుషులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలంటూ అందరికీ స్ఫూర్తినిచ్చే సందేశంతో ప్రదర్శనను ముగించారు. ఇందులో స్ఫూర్తి సంస్థ ఆర్గనైజర్ పద్మిని రంగరాజన్, లండన్ ప్రతినిధులు సైమన్, విక్టోరియా, క్రియేట్ ఇన్‌స్పైర్ సంస్థ కోఆర్డినేటర్ కృష్ణమోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.




## పూర్వవైభవం చాటారు: వీసీ

మన ప్రాచీన కళల్లో తోలు బొమ్మలాట ఎంతో ప్రాముఖ్యమైనది. పురాణ గాథలను ప్రజలకు అవగాహన కల్పించడంలో ఈ కళా రూపం ప్రత్యేకమైందని పీయూ వీసీ భాగ్యనారాయణ పేర్కొన్నారు. బొమ్మల ప్రదర్శన ద్వారా నేటి సమాజానికి కనువిప్పు కలిగించే విధంగా స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టడం అభినందనీయమన్నారు. మహిళల పట్ల వివక్ష లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ వెంకటాచలం, పీయూ ప్రిన్సిపల్ పిండి పవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వంగీపురం శ్రీనాథాచారి, ప్రొఫెసర్ మనోజ, పీయూ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**Sakshi-February 22, 2013, Friday Mahaboobnagar District Edition**

## Inspiring Puppet play for Youth

In today's society, considerable amount of visible changes seen in all walks of life towards women. They are looked down and are subjected to all kinds of harassments, abuses and threats. In order to check this as a measure a Puppet Play inspired and moved all. Sphoorthi theatre for Educational puppetry, Art & Craft-STEPARC and Create To inspire collaboratively made a puppet presentation in 'Building Women's Support Group towards Sexual Harassment' on Thursday February21, 2013 at Palamoor University Seminar Hall, Mahaboobnagar, giving a new look to traditional Puppetry art from by adopting it to address on 'Women's Bill', 'Women's Equal Rights', and 'Issues related Women'. The puppet play presented 'Draupadi Vatsrapaharam' in shadow puppetry to begin with. From Epic era to present day women are subjected to harassment. The play also emphasised the necessity to build women support group, men to respect women, and so on. Sphoorthi Theatre Director Padmini Rangarajan, London guest Mr Simon, Ms Victoria, and Create to Inspire Coordinator Mr Krishna Mohan Raju participated. Palamoor University Vice-Chancellor Professor Bhagyanarayan made a speech on Andhra Pradesh pride 'Shadow Puppetry and its loosing importance'. This art from guided the people. He said 'Everyone has a role to play in respecting and protecting women'. He also thanked Sphoorthi theatre for keeping such art form safe and making to access to all. Palamoor University Registrar and University Teaching staff along with the students watched puppet play and expressed their views.